'శైలి ప్రచురణలు' మీ ప్రగతికి సోపానాలు

# అసలే కోతి...

## చిన్నారి చిట్టి కథలు



### కూచిమంచి నాగేంద్ర




పిల్లల్లో పఠనాశక్తిని పెంచే విధంగా వారు సాహిత్యం పట్ల ఆకర్షితులయ్యే విధంగా సమాజం పట్ల బాధ్యతను, నైతిక విలువలను తెలియజేసే దిశగా బాల సాహిత్య రూపంలో మేము చేస్తున్న చిరు ప్రయత్నంలో భాగంగా ప్రముఖ రచయి(త్రి)తలతో వ్రాయించిన చక్కటి సందేశాత్మక నీతికథల సమూహారమే ఈ **"బాల సాహిత్య సిరీస్"**

# విద్యా ధనం





బతుకు తెరువు కోసం నగరానికి బయలుదేరారు రాము, సోములు. వారిద్దరు చిన్నతనం నుంచి మిత్రులు. ఇద్దరూ ఒకే గురువు దగ్గర విద్యాభ్యాసం చేసినా రాముకు చదువు సరిగా రాలేదు. సోము మాత్రం అన్ని విద్యలు నేర్చుకుని, మంచి ప్రావీణ్యత సంపాదించాడు. రాముకు తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తిని అమ్ముకుని ఆ ధనం చేతపట్టుకుని నగరానికి బయదేరగా సోము మాత్రం తన విద్యను నమ్ముకుని నగరానికి బయలుదేరాడు. “ సోమూ! ఏ ధనం లేకుండా నగరానికి బయలుదేరావు. అక్కడ ఏంచేద్దామనుకుంటున్నావు!” అని అడిగాడు రాము.

దానికి సోము “నాకు నీ లాగా పెద్దలిచ్చిన ఆస్తిపాస్తులు ఏమీ లేవు. నా విద్యతోనే ఏదైనా మార్గం చేసుకోవాలి” అన్నాడు.

రాము పక పక నవ్వి “విద్యతో మార్గం వెతుకుతావా.. నేను నగరం వెళ్ళగానే మంచి వ్యాపారం మొదలుపెడతాను” గొప్పగా చెప్పాడు.

“సరే సరే... మనం అడవి దారిలో వెళ్ళాలి. దోపిడి దొంగలుంటారని, మన ఊరివారు చెప్పారు, ధనం జాగ్రత్త” అన్నాడు సోము.

అలా వాళ్ళు మాట్లాడుతూనే అడవిలోకి ప్రవేశించారు స్నేహితులిద్దరు. అడవి మధ్యకు చేరగానే ఒక్కసారిగా చుట్టుముట్టారు

# చేతి వృత్తి



కొప్పాక గ్రామంలో ఉండే సుందరానికి చెక్క బొమ్మలు చేయడంలో అందెవేసిన చెయి. అతను అడవి నుంచి మంచి లోలుగు కర్ర సంపాదించి దానితో అందమైన చిలకలు, నెమళ్ళు, కుందేళ్ళు లాంటి బొమ్మలు తయారు చేసి పట్టణంలో అమ్మి డబ్బు సంపాదిస్తూ వుంటాడు. సుందరానికి ఒక్కగానొక్క కొడుకు సత్యం. చిన్నతనం నుండి సత్యానికి బొమ్ములు చెక్కడమన్నా, ఆ కర్రలు తేవడమన్నా చిరాకు. తప్పని పరిస్థితులలో తండ్రికి సహాయం చేయడం తప్ప, ఆ వృత్తిపట్ల ఆసక్తిలేదు. సత్యం అభిరుచి తెలిసిన సుందరం, అతన్ని తనకున్నంతలో చక్కగా చదివించాడు. ఊరిలో పదవతరగతి వరకు చదివిన సత్యం తరువాత దగ్గరగా వున్న మండల కేంద్రానికి వెళ్ళి ఇంటర్, డిగ్రీ పూర్తి చేశాడు. ఆ పై చదివించే స్థాయి తనకు లేదని తండ్రి చెప్పడంతో డిగ్రీ చేత పట్టుకొని ఉద్యోగ ప్రయత్నం మొదలు పెట్టాడు.

ఇంజనీరింగ్ లాంటి చదువులకే ఉద్యోగం దొరకని ఈ రోజులలో డిగ్రీ విలువేంటో తొందరగానే తెలిసింది సత్యానికి. ఏదైనా ఉద్యోగంలో జాయిన్ అవుదామన్నా నెలకు రూ. 5000/– మించి జీతం ఇవ్వలేమన్నారు. తన తండ్రి సుందరం దగ్గర పనిచేసే మహేష్‌కు నెలకు నాలుగు వేల వరకు వస్తుంది. పైగా ఎవరికీ సలాం చెయ్యక్కరలేదు.

# అసలే కోతి



అదొక అందమైన పళ్ళతోట. ఆ తోటలో జామ, మామిడి, బొప్పాయి, సీతాఫలాలు చెట్లు పళ్లతో నిండుగా ఉన్నాయి. తోట చుట్టూ ఎత్తుగా తాటి చెట్లున్నాయి. కొందరు గీత కార్మికులు తాటి ఆకులు గీసి, వాటికి కుండులు అమర్చారు కల్లు కోసం. ఒక కోతి ఒంటరిగా ఆ తోటలో నివసిస్తోంది. అది తోటంతా తిరుగుతూ పండిన పండ్లు తింటూ రోజూ హాయిగా గడిపేస్తోంది.

అది చైత్రమాసం. గ్రీష్మ ఋతువు, మధ్యాహ్నం పన్నెండు అయినా కోతికి ఒక్క పండు కనిపించలేదు. తోటంతా తిరిగింది. ఆ చెట్టు మీద నుండి ఈ చెట్టు మీదకు గెంతింది. ఒక్క పండూ కనపడలేదు. ఆకలిమీద ఉందేమో కోతికి కోపం వచ్చింది. గబ గబా తాడి చెట్టెక్కి కల్లు కుండకు కన్నం పెట్టి తృప్తిగా కల్లు తాగింది. దాంతో దానికి గీరెక్కింది. కనిపించిన చెట్టు కొమ్మలన్నీ విరిచింది. పచ్చిగా ఉన్న కాయలన్నీ కోసి విసిరింది. ఆపై కింద దొర్లుతూ నిదురపోయింది.

మరుసటి రోజు మెలకువ వచ్చి చూసేసరికి ఇంకేముంది, మధ్యాహ్నమైంది. వనమంతా తిరిగింది. దానికి ముందురోజు చేసిన పని గుర్తుకు వచ్చింది. ఆకలితో చుట్టూ చూసింది. క్రితం రోజు వదిలేసిన ఒక జామపండు మగ్గి చెట్టున కనిపించింది. ఆత్రంగా ఆ పండు కోసుకుని తింది. తరువాత జ్ఞానోదయం అయ్యింది. అయ్యో! ఈ కాయలన్నీ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Asale+Koti+Chinnari+Chitti+Kathalu**

* * *